రాగం: ఖమాస్

తాళం: ఆది

ఉగ్గు పెట్టరే వోయమ్మా చె
య్యొగ్గీ నిదె శిశువోయమ్మా

1. కడుపులోని లోకమ్ములు గదలీ
నొడలూచకురే వోయమ్మా
తొడికెడి సరగున దొలగ దీయరే
వుడికెడి పాలివి వోయమ్మా

2.. చప్పలు పట్టుక సన్నపుబాలుని
నుప్పరమెత్తకురోయమ్మా
అప్పుడె సకలము నదిమీ నోరసె
వొప్పదు తియ్యరె వోయమ్మా

3 తొయ్యలులిటు చేతుల నలగించక
వుయ్యల నిడరే వోయమ్మా
కొయ్య మాటలను కొండల తిమ్మని
నొయ్యన తిట్టకురోరమ్మా